ద్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం **2**





# ప్రజాజ్యోతి

**నిజామాబాద్ కామారెడ్డి**

శుక్రవారం । 27 । జూన్ । 2025 పేజీలు 5


# ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**3**



# 9 రోజుల్లో 9 వేల కోట్లు జమ

## ఘనత కాంగ్రెస్‌దే

ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

**5**





## గంజాయి, డ్రగ్స్ జోలికి వెళ్లవద్దు

బాల్కొండ ఆర్ సి జూన్ 26 ప్రజా జ్యోతి నిజామబాద్ జిల్లా భీంగల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఎక్సైజ్ శాఖ సహకారంతో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ క్రమంలో ఉదయం 6 గంటలకు భీంగల్ పట్టణంలో 5%ఖ% రన్ జరగగా, అందులో 105 మంది యువత ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందులో భాగంగా, లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాల వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కలిగించారు. తదుపరి కార్యక్రమం సహస్ర ఫంక్షన్ హాల్లో జరుగగా, అందులో స్కూల్, ఇంటర్ మరియు డిగ్రీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ శంతోష్, మ్ఈవో స్వామి , డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్-సుధర్శన్, సీడీపీఓ స్వప్నలత , పీహెచ్ డా. అజయ్ , ఎక్సైజ్ సీఐ వేణు మాధవ్ హాజరై మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య పరిణామాల గురించి విస్తృతంగా అవగాహన కలిగించారు.ఇందులో బాగంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో జెడ్పిహెచ్ఎస్ నుండి హర్షిత్,శృతి,ఉర్దు మీడియం స్కూల్ నుండి అడిబనాజ్,మమతా ,శిశుమందిర్ నుండి రోహిత్,లక్ష్మీప్రణతి , నారాయణ నుండి హరిణి,శ్రీవర్ధన్,కేజిబివి నుండి అలెక్య ,నిహారికా ,కృషి స్కూల్ నుండి పదాల నందిత,జొహనాజ్,గవర్నమెంట్ కాలేజీ నుండి రమ్య,మీనా లు, 5%ఖ% రన్ లో పాల్గొని సునిల్ సాయి రాహుల్ మొదటి ,రెండవ బహుమతులను అందజేయనైనది. గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు %-% మానసిక స్థితి దెబ్బతినడం, చదువుపై ఆసక్తి తగ్గిపోవడం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం, నేర మార్గంలోకి వెళ్లిపోవడం వంటి అంశాలను సుదీర్ఘంగా వివరించారు. యువత మత్తుకు బలి కాకుండా తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీంగల్ ఎస్.ఐ జి. మహేష్ ఐసీడీస్ బృందం, ఉపాధ్యాయ వర్గం, విద్యార్థులు, భీంగల్ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నహిత సూచన: ఎవ్వరైనా కల్తీ మద్యం అమ్మినట్లు లేదా గంజాయి వంటి మత్తుపదార్థాల కొనుగోలు, అమ్మకాలు జరిగితే వెంటనే 1908 నంబరుకు సమాచారం ఇవ్వగలరు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

## పోస్టులు నూతనంగా మంజూరు చేయాలి

**నిజామాబాదు ఆర్ సి ప్రజాజ్యోతిన్యూస్** గౌరవ క్రీడా శాఖ మంత్రి వర్యులు శ్రీహరి పెటా టీఎస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి పొన్నగానే కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో కలిసి 1700 ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులు నూతనంగా మంజూరు చేయాలని ,అదేవిధంగా 2447 ప్రాథమికోన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు నూతనంగా శాంక్షన్ చేసి వెంటనే భర్తీ చేయాలని, స్పోర్ట్స్ రిజర్వేషన్ జీవో 74 ను అమెండ్మెంట్ చేయాలని, స్పోర్ట్స్ రిజర్వేషన్ కోటాను 2% నుండి త్రీ పర్సెంట్కు పెంచాలని కోరడం జరిగింది. క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ను 2% నుంచి 5% కు పెంచుటకు కృషి చేస్తామన్నారు .అదేవిధంగా జీవో ఎంఎస్ 74 ను సవరణ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నగాని కృష్ణమూర్తి గౌడ్ నలగొండ జిల్లా శాఖ అధ్యక్షులు చంద్రయ్య, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్ గారు ,వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు ప్రకాష్, రాజేందర్, విక్రమ్, శక్రు నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం






**నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 26 :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈరోజు స్థానిక నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్ నుండి న్యూ అంబేద్కర్ భవన్ వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని గౌరవ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య ఐపీఎస్ మరియు ట్రైని ఐఏఎస్ కరో లీనా చాంగ్ ఎన్. మావి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సాయి చైతన్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో అందరూ క్రియాశీల భాగస్వామ్యం కావాలని మాదకద్రవ్యాలు వాడటం వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని సమాజంలో ఏ ఒక్కరూ కూడా డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేయాలని కోరారు డ్రగ్స్ అమ్మకం కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిందని ఈ సందర్భంగా తెలిపారు మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా స్వచ్ఛంద సంస్థలు విద్యార్థిని విద్యార్థులు సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయడానికి అవగాహన కల్పించే విధంగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి ర్యాలీలో పాల్గొన్న అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ బసవ రెడ్డి,ఎక్సైజ్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ సోము రెడ్డి, నిజామాబాద్ ఏసిపి ఎస్ హెచ్ ఓ,పోలీసులు సిబ్బంది, ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్లు ఐ సి పి ఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ డి హెచ్ ఈ డబ్ల్యూ, సిబ్బంది వివిధ కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతరం న్యూ అంబేద్కర్ భవన్లో మాదకద్రవ్యాల వినియోగ నిరోధం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కొట్లాదిమంది మాదకద్రవ్యాల వినియోగ రుగ్మతలతో బాధపడుతున్నారు అని మాదకద్రవ్యాలు దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని తాత్కాలిక ఆనందం కొరకు వాస్తవ పరిస్థితుల నుంచి తప్పించుకోవడానికి డ్రగ్స్ నీ ఒక వ్యసనంగా తీసుకుంటున్నారని ఈనాటి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైనది ఇవి ధూమపానం మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావాన్ని కలిగిస్తుందని తెలిపారు ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్, డా.రవితేజ డా.కేశవులు డా.విశాల్ డి సి పి ఓ చైతన్యకుమార్, కోఆర్డినేటర్ వసీం, నదీమ్ %జూ×% కళాశాల , గిరిరాజ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ గర్ల్స్, నిశిత డిగ్రీ కాలేజ్, పోలీసు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## కేంద్ర హోంమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

**నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 26 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈ నెల 29 కేంద్ర హోంమంత్రి అమిత్ షా విచ్చేస్తున్న సందర్భంగా ఆయన పర్యటన ఏర్పాట్లపై గురువారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర మంత్రి అమిత్ షా హాజరు అవుతుండడంతో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని హెలిప్యాడ్ ను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కేంద్ర హోం మంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రతా పరంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని సీ.పీ సాయి చైతన్య పోలీసు అధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఉద్యోగాలను భర్తీ చేయాలి

**నిజామాబాదు రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి న్యూస్** స్పోర్ట్స్ కోట ప్రభుత్వ ఉత్తర్వులు 74 సవరిస్తూ, క్రీడల ప్రాధాన్యత క్రమాల 1 %ూ% 90 ప్రకారం నూతన ఉద్యోగాలలో భర్తీ చేయాలని, ఫామ్ 1, ఫామ్ 2, ఫామ్ 3, ఫామ్ 4, లను జీవో నెంబర్ 74 నుండి తొలగించి క్రీడల ప్రయారిటీల ప్రకారం రిజర్వేషన్ ను అమలు చేయాలని కోరారు, అదేవిధంగా స్పోర్ట్స్ రిజర్వేషన్ కోట 2% నుండి 5% కు పెంచాలని గౌరవ వీసీ%డ%ఎండీ శ్రీమతి సోనీ బాల దేవి రాష్ట్ర శాఖ పక్షాన కోరడం జరిగింది. మేడం స్పోర్ట్స్ కోట జీవో నెంబర్ 74 సవరించుటకు ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపుతామని, అదేవిధంగా స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ 2% నుంచి పెంచుటకు ప్రభుత్వానికి ప్రపోసల్స్ పంపుదామని తెలియజేశారు.

## అవగాహన ర్యాలీ

**బాల్కొండ జూన్ 26 ప్రజాజ్యోతి (రూరల్):** బాల్కొండ మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థుల అవగాహన ర్యాలీ జరిగింది. మండల కార్యాలయాల సముదాయం నుండి సఫీల్ కట్ట, వినాయక్ నగర్, వన్నెల్ ఎక్స్ రోడ్ మీదుగా పాత జాతీయ రహదారి నుండి ఉన్నత పాఠశాల మైదానం వరకు భారీ ర్యాలీ కొనసాగింది. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. మండలంలోని అన్ని కళాశాలల, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఎస్సై నరేష్, ఏఎస్ఐ చిన్నయ్య, మండల పిఆర్టియు అధ్యక్షుడు శ్రీనివాస్, పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జీజీహెచ్, మెడికల్ కళాశాల సందర్శన

**అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన**

**వైద్య విభాగాల అధిపతులతో సమీక్ష**



**నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 26 :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ గురువారం సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఐ.సీ.యు, ఆర్.ఐ.సీ.యు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, టీ.హబ్ తదితర వాటిని తనిఖీ చేశారు. వైద్య కళాశాలలో ఫిజియాలజి, అనాటమీ, హెమటాలజి ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్ ఇతర విభాగాలను సందర్శించారు. అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ లను ఆదేశించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. అన్ని విభాగాల పనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. తాను క్రమం తప్పకుండా ఆసుపత్రిని తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. జీజీహెచ్ ఆధ్వర్యంలో అందిస్తున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, తద్వారా ఎన్ఎంసీ అనుమతుల మంజూరీలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. వీరి వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వైద్య విభాగాల అధిపతులు ఉన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**అమిత్ షా పర్యటనను విజయవంతం చేయాలి**

**నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 26 :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 29న నిజామాబాద్ లో జరిగే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా జిల్లాలో పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన ఆయన బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు పదే పదే ఫోన్ ట్యాపింగ్ పై మాట్లాడుతూ సీబీఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన విషయాన్ని కిషన్ రెడ్డి సందర్భంగా గుర్తు చేశారు. తీరా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసును సీపీఐ చేత దర్యాప్తు చేయించాలని డిమాండ్ ను తుంగలో తొక్కి వేయడం అనేక అనుమానాలకు తావిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పోలీసు వ్యవస్థ ద్వారా జరిగిన ఘోరమైన తప్పిదమని, అలాంటి కేసును రాష్ట్ర పోలీసు వ్యవస్థ చేతనే విచారణ జరిపిస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం ఎవరికీ లేదని కిషన్ రెడ్డి అన్నారు. పోలీసు వ్యవస్థ పై పోలీసు వ్యవస్థనే దర్యాప్తు చేయడం అనేది అనేక సందేహాలకు తావిస్తోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి నిజాయితీ, ఫోన్ ట్రెపింగ్ వ్యవహారంలో దోషులను బయటకు తీయాలన్న చిత్తశుద్ధి గనుక ఉంటే, టిఆర్ఎస్ పార్టీతో కుమ్మకు కాకుండా ఉంటే తక్షణమే ఈ కేసును సీబీఐ దర్యాప్తుకు అప్పగించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే సీఎం రేవంత్ రెడ్డి పోలీసులతో కుమ్మక్కై పోయాడని అర్థం చేసుకోవాల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు అంటున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. తెలంగాణ పోలీసులపైనే స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తే న్యాయం జరగదని కాంగ్రెస్ లో ఉన్న వారు కూడా అంటున్నందున బీఅరెస్ తో కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలంటే..రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసును అప్పగించాలి. వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ నటీనటులు, బడా వ్యాపారులు, మీడియా సంస్థల అధినేతలు, జర్నలిస్టులు ఇలా ఎందరెందరో ఫోన్లను టాపింగ్ చేసి వారి వ్యక్తిగత గోప్యతను భంగం చేసిన బీఆర్ఎస్ పార్టీ బండారం పూర్తిగా బయటపడాలంటే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ కి అప్పగించాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. హైకోర్టు న్యాయవాదుల పోన్లు కూడా ట్యాపింగ్ చేయడం వారి బరితెగింపుకు నిదర్శనమని ఆయన అన్నారు. తాము ఇది వరకే ఫోన్ ట్యాపింగ్ కేసును సీపీఐ చేత విచారణ జరిపించాలని హైకోర్టుకు అప్పీల్ చేశామని ఆయన గుర్తు చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేసును సీబీఐ దర్యాప్తు కోసం అప్పగించకపోతే, హైకోర్టు ద్వారా మా వాదనలు బలంగా వినిపించి కోర్టు ద్వారా సీబీఐ విచారణకు ఆదేశించేలా పోరాడుతామన్నారు.

**29న జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం**



ఈనెల 29న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా నిజామాబాదులో జాతీయ పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్ర కార్యాలయం ప్రారంభించిన తర్వాత సీనియర్ రాజకీయ నాయకులు, ఎంపీ అర్వింద్ తండ్రి ధర్మపురి శ్రీనివాస్ కాంస్య విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. అనంతరం పాలిటెక్నిక్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ రైతు సభకు హాజరై రైతులను ఉద్దేశించి అమిత్ షా ప్రసంగిస్తారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని రైతులంతా రాజకీయాలకతీతంగా హాజరుకావాలని కిషన్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ ప్రాంతం అంటేనే చైతన్యం చెందిన, రైతులు సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసే దృఢ దీక్ష కలిగిన రైతులున్న జిల్లాగా కిషన్ రెడ్డి కొనియాడారు. ఈనెల 29న జిల్లా కేంద్రం రైతులతో మమేకం కానుందని, రైతులు స్వచ్ఛందంగా పెద్దయెత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. పసుపు శుభకార్యక్రమాలకే కాకుండా, శాస్త్రీయంగా, ఎన్నో రకాల ఔషధాలకు ఆరోగ్య ప్రదాయని గా ఉందన్నారు.

**బోర్డు ద్వారా రైతులకు ప్రయోజనం**

దేశంలో పసుపు ఉత్పత్తి, ఉపాధి పెరిగే విధంగా రైతులకు ప్రయోజనం కలిగే విధంగా బోర్డు కార్యాచరణతో ముందుకు సాగుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఎమర్జెన్సీ డే సందర్భంగా జిల్లా భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను కిషన్ రెడ్డి పరిశీలించారు. మీడియా సమావేశంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, సీనియర్ బిజెపి నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి, మేడపాటి ప్రకాష్, ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, మహిళా నేతలు భోగ శ్రావణి, స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ఏర్గట్ల జూన్ 26: (ప్రజాజ్యోతి):** మండలంలోని గుమ్మిరియాల గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆనంద్ రావు మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశామన్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్ ఎల్ ఏ భూపతి రెడ్డిని కలిసిన వ్యాయామ ఉపాధ్యాయుల నూతన సంఘం

**నిజామాబాదు రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి న్యూస్** నిజామాబాదు డిస్ట్రిక్ట్ పీడీస్ పి టీ ఎస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ బొబ్బిలి నర్సయ్యా అధ్యక్షులు నాంచారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పుష్ప గుచ్ఛంతో సత్కరించి సంఘం డైరీ ని అందించడం జరిగింది ఎమ్మెల్యే సందేశం: క్రీడలు విద్యార్థులు యువకులు చెడువ్యసనాలకు అలవాటు పడకుండా ఎంతగానో తోడ్పడుతాయి అని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తుంది అని ముఖ్యమంత్రి నమ్మకాన్ని వమ్ముచేయకుండా చూసే బాధ్యత ఫిజికల్ డైరెక్టర్ మరియు వాయమ ఉపాధ్యాయులు పైన ఉంది అని ఈ సందర్భంగా తెలియ చేశారు. అధ్యక్ష సందేశం నాంచారి శ్రీనివాస్ రాష్ట్రం లోని వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు యొక్క చిరకాల కోరిక నెరవేర్చి మా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞత గా ఉంటామని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో అహర్నిశలు పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రంగు కృష్ణంరాజు ట్రెజ్జరర్ గణేష్ నిజాంబాద్ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ ప్రశాంత్ వాయమ ఉపాధ్యాయుల ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేంద్రచారి కార్యదర్శులు అబ్బయ్య ఈశ్వర్ శ్రీనివాస్ విజయ్ వేణు ఎల్లయ్య వినోద్ అప్ప రావు ప్రవీణ్ లు పాల్గొన్నారు



## డ్రగ్స్ రహిత సమాజానికి

# యువత ఉద్యమించాలి

**_ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (ప్రజాజ్యోతి) యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి.మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. డ్రగ్స్ వాడము, ఇతరులను, వాడనీయము సమాచారం తెలిస్తే 1908 సమాచారం ఇవ్వాలి.**

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ..!**



అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మరియు కామారెడ్డి జిల్లా ఉన్నత అధికారులు అందరూ , వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు ర్యాలీ లో పాల్గొన్నారు.డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హితవు పలికారు.

గురువారం జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్, మద్య నిషేధ మరియు ఆబ్కారీ శాఖ సమన్వయంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ , జిల్లా జడ్జి వరప్రసాద్ సివిల్ జడ్జి నగరాని , అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి , జిల్లా మద్య నిషేద మరియు ఆబ్కారీ అధికారి బి. హనుమంతరావు, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల , కామారెడ్డి ఆర్డీవో వీణ, కామారెడ్డి డిఇఓ రాజు, కామరేడ్డి తాసిల్దార్ జనార్దన్ జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తో కలిసి సీఎస్ఐ చర్చి నుండి కళాభారతి ఆడిటోరియం వరకు ర్యాలి నిర్వహించడం జరిగింది.

విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, పోలీస్ సిబ్బంది ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా సీఎస్ఐ చర్చి నుండి కళాభారతి ఆడిటోరియం వరకు డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఉత్సాహభరితంగా కొనసాగింది.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు.

నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు.

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మత్తు పదార్థాలు సేవించడం వల్ల మనుషులు విచక్షణ కోల్పోయి అనేక నేరాలు చేస్తున్నారని , అనేక కేసులు మత్తు పదార్థాల వలన నమోదు అవుతున్నాయని తెలిపారు.నేటి యువతరం డ్రగ్స్ వాడడం, ఇతరులను వాడనీయం, అనే నానుడితో ముందుకు పోతూ మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని , సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా యువతకు పలు సూచనలు సలహాలు అందించారు.ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి వరప్రసాద్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తే మా దృష్టికి తీసుకునిరావలని,సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు ,అలాగే టోల్ ఫ్రీ నెంబర్,1908, 1933,1446, లకు కాల్ చేసి సమాచారం ఇవ్వమని పేర్కొన్నారు. తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ, అధికారులు,జిల్లా సంక్షేమ శాఖ ఆధికారులు విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి వైద్య కళాశాల పర్యవేక్షణ

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 26 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి వైద్య కళాశాలలో మెడికల్ కాలేజ్ మానిటరింగ్ కమిటీ బృందం పర్యవేక్షణ చేసి ప్రస్తుతం ఉంటున్న కళాశాల సౌకర్యాలను పర్యవేక్షించి అలగే నిర్మాణంలో ఉన్నా కాలేజ్ బిల్డింగ్ మరియు హాస్టల్స్ బిల్డింగ్ లను త్వరగా పూర్తి చేసి అప్పగించాల్సిన మానిటర్ కామెటీ సూచించడం జరిగింది. తరువత ప్రభుత్వ ఆసుపత్రిని తానికి చేసి లోత్పట్లను పభుత్వం దృష్టికి తీసుకువాల్లమని సూచించారు. ఈ ప్రక్రయ లో డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ %డ% ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ గారు మరియూ జిల్లా కలెక్టర్ కామారెడ్డి, అడిషనల్ కలెక్టర్ కామారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంధి పాల్గోనడం జరిగింది.

## మత్తు పదార్థాలతో జీవితాలను

# నాశనం చేసుకోవద్దు

**ఎస్సై వంశీకృష్ణ రెడ్డి**

**బోధన్ జూన్ 26.(ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎడపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలను అలవాటు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. మాదకద్రవ్యాలు వాడటం వలన అనేక దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. ఎవరైనా వ్యక్తులు మత్తు పదార్థాల అమ్మకాలు కానీ కొనుగోలు కానీ చేసినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అనంతరం



మండలకేంద్రంలోని ప్రధాన వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలి

**పంచాయతీ కార్యదర్శి సుజాత**

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 26** నాటిన మొక్కలను సంరక్షిచల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సముందర్ తండా పంచాయతీ కార్యదర్శి సుజాత ఆన్నారు. పెద్ద కొడపగల్ మండలములోని సముదర్ తండాలో గురువారం రోజున ప్రజలకు ఇంటి ఇంటికి మొక్కలు పంచారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... మొక్కలు నాటడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి అని అన్నారు.వర్షాలు అధికంగా కురుస్తాయని అన్నారు.మొక్కలు మానవ మనుగడుకు కావలిసిన ఆక్సిజన్ వదులుతూ, కార్బన్ దయాక్సైడ్ పిల్చుకొని మానవ జీవితానికి పునాదులు వేస్తాయి అని అన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 55 కుటుంబాలకు మొక్కలు పంపిణీ చేస్తునట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం తండా ప్రజలు పాలొగొన్నారు.



## నాణ్యమైన భోజనం అందించాలి

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 26** విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని డిస్ డబ్ల్యూహెచ్ఓ వెంకటేష్ అన్నారు. పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల వసతి గృహాన్ని ఆయన గురువారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతన మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని అధికారి శాంతికి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి ఎలాంటి సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించారు.వసతి గృహాల్లో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగిరం

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 26** నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో గంగాధర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. భోజనం తయారీ సమయంలో పరిశుభ్రత పాటించి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని భోజన నిర్వాహకులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, %ఙ్రావీ% రామ్ నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవ్ సింగ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 26.** విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలని కామారెడ్డి ఎస్ ఈ శ్రావణ్ కుమార్ సూచించారు. వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన స్తంభాలు తీగలను తాకరాదన్నారు, తెగిపడిన వేలాడుతున్న వదులుగా తక్కువ ఎత్తులో ఉన్న తీగలను ముట్టుకోవద్దన్నారు. పశువులను మేతకు తీసుకెళుతున్నప్పుడు ట్రాన్స్ఫార్మర్, స్తంభాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఏదైనా సమస్య ఉంటే 1912 కు ఫోన్ చేయాలన్నారు.

## అధికారిని దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

**ఎల్లారెడ్డి జూన్-26 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీవో ప్రకాష్ ఈనెల 25న తన కార్యాలయంలో విధుల్లో ఉండగా, లింగంపేట మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన బేగరి సాయిలు అనే వ్యక్తి కళ్యాణలక్ష్మి పథకం కోసం వివాహ ధ్రువీకరణ పత్రంపై గెజిటెడ్ సంతకం కోసం ఆయనను కలిశాడు.ధృవపత్రాలను పరిశీలించిన ప్రకాష్ అవి సరిగా ఉన్నాయో లేదో తన సిబ్బంది పరిశీలించాకే సంతకం చేస్తానని తెలిపారు. సాయిలు అనుచితంగా ప్రవర్తించి, అశ్లీల పదజాలంతో ఎంపీడీవోను దూషించినట్లు పత్రాలు సరిగా లేనందున సంతకం చేయలేనని స్పష్టం చేసిన ఎంపీడీవో ప్రకాష్ ని సాయిలు అడ్డగించి విధులకు ఆటంకం కలిగించినట్టు ఎంపీడీఓ ప్రకాష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఎంపీడీవో ఫిర్యాదు ఆధారంగా సాయిలుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## భవానిపేటలో పేట్రేగిపోయిన దొంగలు



**పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 26** భవానీపేట గ్రామున బుధవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు దాదాపు ఆరు ఇండ్లలో తలాలు పగులకొట్టి, ఇంట్లోకి ప్రవేశించి, ఇంట్లోని బీరువా తలాలు పగులకొట్టి బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు మరియు నగదు దోచుకొని పరిపోయారు.మొత్తం 3 తులాల బంగారు ఆభరణాలు, 70 తులాల వెండి ఆభరణాలు మరియు 70,000 నగదు దోచుకొని పారిపోయారు. ఇట్టి విషయాన్ని మాచరెడ్డి ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే



**పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 26.** పాల్వంచ మండలంలో భవానిపేట్ తండా సింగరాయపల్లి ఈసాయిపేట్ మంథని దేవుని పల్లి వేల్పుగొండ వాడి గ్రామాలలో గురువారం కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి పర్యటించారు తన సొంత నిధుల తో నిర్మించినటువంటి కుల సంఘాల భవనాలు మరియు గుళ్ళను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోసు అనిల్, పండ్ల ప్రవీణ్, భూసా సురేష్, వెంకట రెడ్డి, తోట బాలరాజు, నరసింహ చారి, శ్రీనివాస్ చారి, సామగంజీ నరేష్, గనారాయణ, బాల్ నర్సు, మరియు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# 9 రోజుల్లో 9 వేల కోట్లు జమ ఘనత కాంగ్రెస్‌దే





### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమావేశంలో షబ్బీర్ అలీ, సురేష్ శెట్కర్..

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 26.** రైతులకు పంట పెట్టుబడి లో రేవంత్ రెడ్డి సర్కార్ 9 రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు జమ చేసిన రికార్డు కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ ఆలీ, ఎంపీ సురేష్ శెట్కర్ అన్నారు. గురువారం మాచారెడ్డి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం 9 రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించి రికార్డు సాధించిన కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు ఇల్లు లేని నిరుపేదలకు నియోజకవర్గానికి 3500 ఇంద్రమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం అని గుర్తు చేశారు. పెద్దలు తినే సన్న బియ్యం పేదలకు అందించి వారికి కడుపు నింపుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి వాళ్లు కేంద్ర ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు చెప్పాలన్నారు. బీజేపీ రాష్టానికి చేసిందేమీ లేదు. ప్రజలను రెచ్చగొట్టి అధికారం లోకి రావాలని చుస్తుంది తప్ప ప్రజలకోసం పనిచేయడం లేదన్నారు. చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో కొత్త పాత నాయకులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులు గా తీర్చిదిద్దుతాం అన్నారు. =అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా హాజరు కావాలి ఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలి కార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం అన్నారు. భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు అని ఆరోపించారు. ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాధం మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. మోడీ గుజరాత్ రాష్ట్రం దేశము లోనే రోల్ మోడల్ గా చేస్తా అన్నారు. ఎందుకు చేయలేదని గుర్తు చేశారు.

అదే రేవంత్ రెడ్డి దేశంలోనే తెలంగాణ ను రోల్ మోడల్ గా చేసి చూపించారు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలు చేశారు. సోనియా గాంధీ నాయకత్వంలో ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చారు ఆహార భద్రత కార్డు తీసుకువచ్చి పేదలను ఆదుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.గిరిజనులకు దళితులకు భూములు అందించారు. దేశవ్యాప్తంగా 71 వేల కోట్ల రైతులకు రుణమాఫీ అందించారు. చేనేత కార్మికులకు కూడా దేశవ్యాప్తంగా 5000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారు.బిజెపి ప్రభుత్వంలో రైతులపై నల్ల చట్టాలు తీసుకొచ్చి 700 మంది ప్రాణాలు తీసుకున్నారు అని మండిపడ్డారు.కుల మతాల మధ్య చిచ్చులు పెట్టి రెచ్చగొట్టి అధికారం రావడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదుప్రజలు అన్ని గమనించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పుంజుకొని అధికారంలోకి వస్తుంది అన్నారు.జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమము గ్రామ గ్రామాన తీసుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంకా గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలిఅన్నారు.

ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ. ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలి అన్నారు.యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి ఉన్నారు.చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాము అని హెచ్చరించారు.

కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం అని అన్నారు.మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి అన్నారు.పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచ్చేది ఎవరు అని ప్రశ్నించారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలి అని మనలో మనం కలిసి ఉండాలి అని పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది అని తెలిపారు.ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తాం అన్నారు.క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయి

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి లు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**నాగిరెడ్డిపేట్,జూన్ 26 (ప్రజాజ్యోతి)** నాగిరెడ్డిపేట్ మండలంలోని వెంకంపల్లి, లింగంపల్లి కలాన్,గోపాల్ పేట్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించుకొని ప్రస్తుతం బేసేమెంట్ స్థాయిలో వరకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీవో ప్రభాకర్ చారీ గురువారం సందర్శించి తనిఖీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఇండ్లను నిర్మించుకొని బిల్లులను పొందాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ సందర్బంగా వెంకంపల్లి గ్రామ పంచాయితీ రికార్డులను తనిఖీ చేసారు.వర్షాకాల నేపథ్యంలో గ్రామాలల్లో పారిశు ద్యంపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.వారి వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## బంజారా సేవా సంఘం అధ్యక్షుడికి సన్మానం

**రామారెడ్డి జూన్ 26 (ప్రజా జ్యోతి)** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రాథోడ్ సురేందర్ ను గురువారం సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు సదాశివ నగర్ సింగల్ విండో చైర్మన్ కమలాకర్ రావు ఘనంగా సన్మానించారు.సదాశివనగర్ మండలం సజ్జ నాయక్ తండా కు చెందిన సురేందర్ గురువారం సదాశివ నగర్ సింగిల్ విండో కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కమలాకర్ రావులు శాలువాతో సన్మానించారు.

